క్లుప్తంగా

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

యాదగిరిగుట్ట : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మున్సిపాలిటీలోని యాదగిరిపల్లికి చెందిన తాళ్లపల్లి లావణ్య ప్రభాకర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్, భిక్షపతి, ఎరుకల హేమేందర్, గుడ్ల నరేష్, బరిగే రాంచదర్, గుండు నర్సింహ, బిట్టు హరీష్ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ప్రభుత్వ విప్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

ఆలేరు: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను గురువారం గాంధీభవన్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి కలిశారు. టీపీసీసీలో ఆలేరు నేతలు ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్‌గౌడ్‌కు చోటు కల్పించినందుకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న గొంగిడి సునిత

ఆత్మకూరు(ఎం): ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఆరు గ్యారంటీల అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పి. పూర్ణచందర్‌రాజు, యాస ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, బీసు ధనలక్ష్మి, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, నాయకులు గనగాని మల్లేశం గౌడ్, సోలిపురం అరుణ, కోల సత్తయ్య, పి. శ్యంతన్‌రాజు, గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

రామన్నపేట : రైతు సంక్షేమమే ధ్యేయమని వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా బీమానాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో అభివృద్ధి పనులను చేపట్టాలని, ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్నాటి లింగస్వామి, పెద్దగోని వెంకటేశం, దిండిగాల సత్తయ్య, గుండు ధానయ్య, జె. దామోదర్‌రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మముత్యాలు, చిట్టేటి వెంకట రాంరెడ్డి, మార్కెట్ కార్యదర్శి సి.వెంకటలక్ష్మీ, సూపర్‌వైజర్ రమేష్ పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

రామన్నపేట : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి.సబిత, జూనియర్ సివిల్‌జడ్జీ శిరీష అన్నారు. గురువారం బాలకార్మిక వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బైక్ మెకానిక్ వద్ద పనిచేస్తున్న క్లీం శివాజీని గుర్తించి యజమానికి రూ. 20వేలు జరిమానా విధించారు. ఆ మొత్తాన్ని బాలుడి శివాజీకి చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్, ఉపాధ్యక్షుడు యాదాసు యాదయ్య, లేబర్ అధికారి ప్రవీన్‌చంద్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంత్‌గౌడ్, మామిడి వెంకట్‌రెడ్డి, బర్ల డేవిడ్, పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, దినేష్‌కుమార్, సుక్క శ్రవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం కొనసాగాయి. గురువారం ఆలయంలో కారంపూడి నర్సింహా చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు రూపణకుంట్ల అరుణ్‌కుమార్, యజ్ఞాచార్య స్వామి రుత్విక్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, సోమ వెంకటేశ్వర్లు, మంగేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

రాజాపేట : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి కొల్లూరు రాజయ్య, సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, బాహుపేట వెంకటయ్య, కర్నాటి రాజేష్, మంగ ఐలయ్య, ఇంజ హేమలత

పాఠశాలలు ప్రారంభం.. విద్యార్థులకు స్వాగతం

భువనగిరి : వేసవి సెలవులు ముగియడంతో గురువారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. పాఠశాలలను మామిడి తోరణాలు, రంగరంగుల కాగితాలు, కొబ్బరి కొమ్మలతో అలంకరించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోటు పుస్తకాలను అందజేశారు. బస్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 25 శాతం కూడా హాజరుకాలేదు. పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో వందకు పైగా ఉన్న విద్యార్థులుండగా ఆరుగురు విద్యార్థులు, జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 20శాతం మంది పిల్లలు కూడా హాజరు కాలేదు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫామ్ అందజేసినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు.

ఆలేరు : వేసవి సెలవులు ముగియడంతో గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తరగతి గదులను మామిడి తోరణాలతో ఉపాధ్యాయులు అలంకరించారు. తొలి రోజు 50మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలను పాఠశాల హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు అందజేశారు.

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పలు పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించారు. శారాజీపేట పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతిరాజు, పితటి మధుసుదన్, కాంగ్రెస్ నాయకులు చిలుకు కిష్టయ్య, బండ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: వేసవి సెలవులు ముగియడంతో గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మొదటి రోజు 40 మంది విద్యార్థులు హాజరుకాగా 40 మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేసినట్లు ఎంఈఓ, ప్రధానోపాధ్యాయురాలు శరత్ యామిని తెలిపారు. 10 నూతన అడ్మిషన్లు వచ్చాయన్నారు.



భూదాన్‌పోచంపల్లి : జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు



యాదగిరిగుట్ట : విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ



గుండాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



ఆలేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పుస్తకాలు ఇస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



భువనగిరి : బస్వాపురం జెడ్పీ పాఠశాలలో పుస్తకాలు అందజేస్తున్న మాజీ ఎంపీపీ నిర్మల



మోత్కూరు యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు పూలు ఇచ్చి స్వాగతిస్తున్న ఉపాధ్యాయులు

మోత్కూరు : మండలవ్యాప్తంగా గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. మోత్కూరు, పాటిమట్ల, దాచారం, దత్తప్పగూడెం, బుజిలాపురం, పాడిచేడు ఉన్నత పాఠశాలలను ఉపాధ్యాయులు మామిడి తోరణాలతో అలంకరించారు. విద్యార్థులకు పూలు అందజేసి స్వాగతం పలికారు. యూనిఫాం, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు అందజేశారు.

మోటకొండూర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యయుడు మోర బాల గంగాధర్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన అనంతుల ధనలక్ష్మీరాజిరెడ్డి కుమారుడు అనంతుల సునీల్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు డైరీలను అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకన్న, సత్యనారాయణ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా గురువారం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో నూతన అడ్మీషన్లు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ పల్లవి, ఎస్ఓ ఎం. పద్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనువాసరావు, దామోదర్, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయి. మల్లాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు ఇచ్చి స్వాగతం పలికారు.

బీబీనగర్ : మండలంలోని బీబీనగర్ జిల్లా పరిషత్, మక్తా అనంతారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్‌రెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎస్‌వీ రామరాజు, ఇందిర పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు.

గుండాల : మండలవ్యాప్తంగా పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: వేసవి సెలవులు ముగియడంతో గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించారు. విద్యార్థులు బెలున్‌లు ఎగరవేశారు. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సర్వసతిదేవి చిత్రపటానికి పూజలు చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. వా సింగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు.

మూతబడిన పాఠశాలలు తెరుచుకున్నాయ్..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం పోతిరెడ్డిపల్లిలో ప్రాథమిక పాఠశాల రెండేళ్లుగా మూతబడింది. గురువారం పాఠశాలలు పునః ప్రారంభం రోజున ఈ పాఠశాల కూడా తెరుచుకుంది. పాఠశాలకు ఉపాధ్యాయుడిగా వచ్చిన రామకృష్ణ ఇటీవల నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కానీ మొదటి రోజు పాఠశాలకు విద్యార్థులు ఎవరూ రాకపోవడంతో ఉపాధ్యాయుడి రామకృష్ణ పాఠశాలను తెరిచి ఖాళీగానే కూర్చుని వెళ్లిపోయాడు.

బీబీనగర్: మండలంలోని మహాదేవ్‌పురం, పెద్ద పలుగుతండా, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లోని గత కొన్నేళ్లుగా మూతపడిన ప్రాథమిక పాఠశాలలను గురువారం పునః ప్రారంభించారు. లక్ష్మీదేవిగూడెంలో 14, పెద్దపలుగుతండా 13, మహాదేవ్‌పురంలో 5మంది విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారని ఎంఈఓ సురేష్‌రెడ్డి తెలిపారు.

గుండాల : మండలంలోని నూనెగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గత విద్యా సంవత్సరం విద్యార్థులు లేకపోవడంతో మూత పడింది. గురువారం ఆ పాఠశాలను పునః ప్రారంభించారు. మొదటి రోజు పాఠశాలకు ఐదుగురు విద్యార్థులు హాజర్యయ్యారు. విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, సీఆర్‌పీని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పాము స్రవంతి, ఉషాకిరణ్, సీఆర్‌పీ లింగయ్య ఉన్నారు.



బీబీనగర్ : మహాదేవ్‌పురం ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంఈఓ సురేష్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని యావపూర్‌తండాలో ఆరేళ్ల క్రితం విద్యార్థులు లేక మూత పడిన ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలలో నాణ్యమైన విద్య బోధనతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటేడ్ స్కూల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలో మూతబడిన మరో ఐదు పాఠశాలలు ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం పలువురు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఈఓ సత్యనారయణ, వయోజన విద్య అదనపు డైరెక్టర్ ఉషారాణి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంఈఓ రోజారాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, డైరెక్టర్ శ్రీనునాయక్, నాయకులు యావపూర్ రాజు నాయక్, ప్రధానోపాధ్యాయురా లు నిర్మల జ్యోతి, సీఆర్‌పీ విశ్వరూపం పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న ప్రభుత్వ విప్

అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు

భువనగిరి: మండలంలోని కూనూరు గ్రామంలో గురువారం అమ్మమాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమా, ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్ బాలమణి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలో అమ్మమాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, టీచర్ మంగ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణీ, ఏఏపీసీ చైర్మన్ కర్రె పల్లవి, అంగన్‌వాడీ టీచర్ జి. మంగమ్మ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు గ్రామాల్లో గురువారం అమ్మమాట - బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు షాహేదాబేగం, శోభారాణి, రహీమున్నీసా పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అమ్మ మాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణకుమారి , అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కాశవారిగూడెంలో సీడీపీఓ పి.జ్యోత్స్న, కొండగడపలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు జ్యోతి, మధురమ్మ, షమీమ్, టీచర్లు అలివేలు మంగ, రేణుక, సిబ్బంది రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు సికింద్రనగర్, ఆరెగూడెం, అమ్మనబోలు గ్రామాల్లో గురువారం అమ్మ మాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బొట్ల లావణ్య, జోజమ్మ, రాణి, అనురాధ, రాధిక, భాగ్యలక్ష్మీ, వసంత పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారిని వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు.

20వరకు కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు

ఆలేరు: సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (12757) రైలును తాత్కాలికంగా రద్దు చేశారు. బెల్లంపల్లి వద్ద ఇంటర్‌లాకింగ్ పనులు కొనసాగుతున్నాయి. దాంతో ఉదయం 8.20గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి కాగజ్‌నగర్ వరకు నడిచే ఈ రైలును ఈనెల 20వ తేదీ వరకు రద్దు చేశారు. 21వ తేదీ నుంచి తిరిగి రైలు ప్రారంభంకానున్నదని అధికారులు తెలిపారు.

మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలి : ఎంపీ

చౌటుప్పల్: రానున్న ఎన్నికల్లో మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి నల్లగొండకు వెళ్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో ఆగారు. ఆయనకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బీజేపీతోనే దేశం అన్ని విధాలుగా భద్రంగా ఉన్నదన్న విషయాన్ని ప్రజలు ఇప్పటికే గుర్తించారని తెలిపారు. 11ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో తలెత్తుకునే స్థాయికి చేరిందన్నారు. స్వాగతం పలికిన వారిలో మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, భూపాల్‌రెడ్డి, బత్తుల జంగయ్య, కడారి అయిలయ్య, రాధారపు సత్తయ్య, లగ్గోని పాండు, కొండాపురం దుర్గయ్య, బందారు మహేందర్‌రెడ్డి, ఇటికాల దామోదర్‌రెడ్డి, గణేష్, లింగస్వామి, కొందూరు దుర్గయ్య, మొగులయ్య పాల్గొన్నారు.



ఈటల రాజేందర్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

సంక్షిప్త సమాచారం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన

తుర్కపల్లి : మండలంలోని కోనాపూర్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈఈ స్వర్ణ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

రాజాపేట : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని రేణికుంట గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బూరుగు నర్సిరెడ్డికి చెందిన ఆవు మేత మేస్తూ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో ఆవు అక్కడిక్కడే మృతి చెందింది.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఆత్మకూరు(ఎం) : నాయీ బ్రాహ్మణులకు అమలు చేస్తున్న ఉచిత్ విద్యుత్ పథకానికి సంబంధించిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని క్షౌ ర వృత్తిదారుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భిక్షం అన్నారు. ఈ నెల 17న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించి పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య, రాచమల్ల కృష్ణ, జగన్, నర్సింహ, రవి పాల్గొన్నారు.

వన నర్సరీ పరిశీలన

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు కొమ్మాయిగూడెం, వెల్లంకి గ్రామాల్లోని నర్సరీలను గురువారం ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ పరిశీలించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి మోహన్, లావణ్య తదితరులు ఉన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీలు

ఆలేరు: పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను గురువారం తహసీల్దార్ ఆంజనేయులు తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌ఐ పూర్ణచందర్‌రావు, ఉన్నారు.

దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

చౌటుప్పల్ : దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. పన్నులు చెల్లించని దుకాణాదారులకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇటుకబట్టీల వద్ద తనిఖీలు

రామన్నపేట : మండలకేంద్రంలోని ఇటుక బట్టీల వద్ద కార్మికశాఖ అధికారి ప్రవీన్‌చంద్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బట్టీల వద్ద పనిచేస్తున్న వా పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఆయనవెంట లీగల్‌వలంటీర్ గణేష్ ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో షేక్ రియాజ్, రాధారపు తరుణ్, ఎండీ సాజిద్, సాయి, సాగర్, హరికుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, అంజయ్య, పుల్కరం మల్లేషం పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

ఆత్మకూరు(ఎం): రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఓ శాంతినిర్మల అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఆమె వెంట ఏఓలు సుధ, శైలజ, పూజ తదితరులు ఉన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు, ఎఫ్ఎల్‌వో జాతీయ అధ్యక్షురాలు పూనమ్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాలకు స్వయం ఉపాధి కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ ప్రతిభ కుందా, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో దివీస్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు కీర్తిరెడ్డి, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

సాగులో రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

తుర్కపల్లి : పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఇందూధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లె పహాడ్, పెద్దతండా, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అరుణకుమారి, అదిలకుమారి, ప్రసూన, ఎంఏఓ శ్రీ ఉమా, ఏఈ దివ్య, తిరుమలరావు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, మాజీ సర్పంచ్ బానోత్ బాబు, చెక్కల మల్లెశం, మహేష్, పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

బొమ్మలరామారం: సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు భారతి, పూజ, శకుంతల దేవి, తేజస్వీ, ఉపేందర్, శ్వేత అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి, యావపూర్ తండా, బండకాడిపల్లి గ్రామాల్లో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓలు వెంకటేష్, మౌనిక రెడ్డి,రామిడి జంగారెడ్డి, బోగ వెంకటేష్, రాజు నాయక్, మల్లారెడి పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు

ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

చౌటుప్పల్ : మండలంలోని లింగోజిగూడెంలో గురువారం రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సునీత, ఏఓ ముత్యాల నాగరాజు, ఏఈఓ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

అవగాహన సదస్సుకు హాజరైన పాలడుగు రైతులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు సిరి స్వచ్ఛంద సంస్థ సహకారంతో గురువారం హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ కేంద్రం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. సదస్సుకు హాజరైనవారిలో సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు, డైరెక్టర్లు యాస మాధవి, మంజుల, మరిపల్లి యాదయ్య, మత్స్యగిరి, భగవంత్, సుదర్శన్, మల్లేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

మోటకొండూర్: కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ అన్నారు. మోదీ 11 ఏళ్ల పాలనపై మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యమన్నారు. అనంతరం మండల కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, చిర్ర రవీందర్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, తండ కృష్ణగౌడ్, అనంతుల పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట : సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం మండలంలోని సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో హాస్టల్ బాట కార్యక్రమం నిర్వహించారు. ఆయనవెంట ఏఎస్‌డీఓ బి.తారాబాయి, అధికారులు సుధాకర్, రాజాలుబాయి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

బొమ్మలరామారం : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఆయన తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని. కోనాపూర్, ఇబ్రహింపూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దేశ్యానాయక్, డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, రఘురామారావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు వినతులు

భూదాన్‌పోచంపల్లి : చేనేత సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ పలువురు చేనేత కార్మికులు గురువారం భూదాన్‌పోచంపల్లికి వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు విన్నవించారు. ఆయనతో ఏర్పాటు చేసి ముఖాముఖి కార్యక్రమంలో చేనేత సమస్యలను వివరించారు. పద్మశ్రీ గజం గోవర్ధన్, పద్మశ్రీ గజం అంజయ్య మాట్లాడుతూ యువతను చేనేతరంగంలోకి వచ్చేలా ప్రోత్సహించాలని..వర్క్ షెడ్‌లు మంజూరు చేయాలని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన మాదిరిగానే చేనేతవస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఉపాధి కల్పించాలని కోరారు.

ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని కంకణాలగూడెం గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై గురువారం సాతెలంగాణ ఆయిల్ ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థ అధికారులు శిక్షణ నిర్వహించారు. రైతులకు అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు . కార్యక్రమంలో తెలంగాణ ఆయిలఫెడ్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ,జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, మానిటరింగ్ అధికారి శ్రీరామ్ పాల్గొన్నారు.